డాక్టర్ సుజాత స్టెత్ స్కోప్ జారిపోయింది. పరీక్షించే నాడి విడిచేసిన చేయి బాధతో కదులుతున్న పెదాల మీదికి పోయింది. బెదురుతున్న కళ్ళల్లోంచి ఉప్పెన పొంగు కొస్తున్నది. మనస్సు రాయి చేసుకొని దానికి ఆనకట్ట. కట్టలేకపోయింది. కళ్ళు తెరవని ఆ రోగిని చూసి తను డాక్టర్‌గా మరచిపోయి ఒకరి భార్యగా నిలచింది.

ఆరోజున చనిపోయింది, సుజాతా ప్రసాద్. భర్త ప్రసాద్. మళ్ళా తను డాక్టరు సుజాతగానే మిగిలింది. హాస్పిటల్‌లో తన గదికి వచ్చి తల పేసుకొని, కళ్ళు తుడుచుకొని, బట్టలు మార్చి, వచ్చి మోటారు కారులో ఇల్లు చేరింది. ఇంటి దగ్గర ప్రసాద్ పేరుతో ఠీవిగా వెలసిన సైన్ బోర్డు తన్ను చూసి నవ్వి వట్టపించింది.

వార్తవిని. ఇంట్లో అందరూ గొలుమన్నారు. తన గదిలో కూర్చొని ఎంత సేపేడ్చిందో ఆ భగవంతునికే తెలియాలి. వచ్చే వాళ్ళొస్తున్నారు. ఓదారుస్తున్నారు. వెళ్ళిపోతున్నారు. జీవచ్ఛవంలా ఆవాలిసూనే వుంది అందరికీ. మాసికాలు పూర్తయినాయి. ఇప్పుడు తను...... విధవ. జీవితం కేవలం ఒక డాక్టర్‌గా. కాలేజీ వార్షికోత్సవంలో మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ గారు చెప్పిన విషయం స్మరణకొచ్చింది. "మనం మానవులం. శాయశక్తులా ప్రయత్నించటమే తప్ప, ఒకరి చావు పుట్టుకలు మన చేతుల్లో లేవు. అది భగవంతుడొక్కడికే సాధ్యపడుతుంది" నిజం తనకే ఆ శక్తివుంటే తన విధి విలాసం ఇలా ఎందుకుండేది? ప్రసాద్ ధ్యాస కల్గేప్పటికి తనమనస్సెందుకు వికలమైపోయింది. "ప్రసాద్ అసాధ్యుడు. అన్నంత పని చేస్తాడు. నాలుగు గంటలకు వస్తానన్నాడు... వచ్చాడు." షికారుకు అలా గార్డెన్‌లోకి వెళ్ళింది. కొత్తగా రూపొందిస్తున్న పచ్చికబయళ్ళమీద కూర్చుంది. ఎంతో మంది భార్యాభర్తలు. ప్రేయసీ ప్రియులు కిలకిల నవ్వుతూ మాట్లాడుకొంటూ వస్తుంటే తనకు ఏడుపొచ్చింది. కళ్ళు తిరిగి పోతున్నాయి. భారంగా వున్న తలను మోకాళ్ళ మీద ఆన్చి ఇలా చాలా సేపు ఏడ్చింది సుజాత. మైకంలో వొళ్ళు తూలింది. మైకం వదిలి కళ్ళు తెరిచేప్పటికి. ఒక అందమైన ఇంట్లో వుంది. అమరిక గల ఆ గదిని చూసేప్పటికి తనకు ఆహ్లాదకరంగా వుంది. ఇంతలో ఒక అమ్మాయి తనంతటదే వచ్చి చేతులు జోడించి. "నమస్తే డాక్టర్" "మిసెస్ శేఖర్. ఇది మీ ఇల్లా? ఇక్కడికి నేనెలా వొచ్చాను?" అని అడిగింది. ప్రతి నమస్కారం చేస్తూ డాక్టరు సుజాత.

"అదా. సిస్టర్. నేనూ శైలూ అలా షికారుకు గార్డెన్‌కు వస్తే. మీరు మూర్ఛపడివుంటే ఇలా తీసుకొచ్చాం." ఎక్స్యూజ్ మీ" అన్నాడు. అప్పుడే గదిలోకి అడుగు పెడుతున్న శేఖర్.

"నో, నో, మీకు చాలా థాంక్స్. మనిషికి మనిషిమీద వుండే జాలైనా ఆ దేవునికి ఎందుకుండదనే నా బాధ." అంటూ నిట్టూర్చింది.




"ఐయాంసారీ. ప్రసాద్‌గారు మనల్ని దూరం చేశారని విని చాలా బాధపడ్డాను"

"ఇక సెలవు వస్తా మిష్టర్ శేఖర్." అంటూ లేవబోయింది.

"అదేమిటి ఇంతదూరం వచ్చి భోజనం చేయకుండా. మేము విడిచిపెడ్తామా?" మీ ఇంటికి ఫోన్ చేశాను" విస్మృహగా చూస్తున్న సుజాత మళ్ళా అన్నది.

"మీ అన్న ఇంట్లో భోజనం చేయడానికి మీకు సందేహం ఎందుకండీ?"

"అవును డాక్టర్. మీరే గనక ఆరోజున లేకపోతే. వారు నాకు దూరమైపోయే వారు. మీ ఋణం ఏ విధంగానైనా తీర్చుకోలేం కనీసం. ఈ మాత్రమైన మమ్మల్ని చేయండి." శైలూ ప్రాధేయపడుతూ "ఛో. అలాంటిదేమీ లేదు...మరి మీరిక బాధపడకండి."

ఆనందభాష్పాలు తుడిచేసుకొంటూపోతున్న శైలూను సంతోషంగా కాలం సాగిస్తున్న శేఖర్‌ను చూసి తృప్తిగా నవ్వుకొంది. గదిలో మూల ఎలక్ట్రిక్ దీపాల మధ్య మెరిసిపోతూన్న రాధాకృష్ణుల విగ్రహం చూస్తూ వుండిపోయింది. సరిగ్గా 4 నెలల క్రిందట సంఘటన జ్ఞప్తికొచ్చింది ... హాస్పటల్‌లో డాక్టర్లందరూ లంచ్‌కు ఇంటికి వెళ్ళారు. తను ఏదో పేషేంట్‌ను చూస్తూ వుండిపోయింది శేఖర్‌ను మోసుకొచ్చారు, విపరీతంగా గాయాలు తగిలి, చాలా రక్తంపోయి, గుండె బలహీనంగా

# డాక్టర్ సుజాత

ప్రమోగుతున్నది. డాక్టర్ సురేష్‌కు ఫోన్ చేసింది. అతని సహాయంతో, ఆగే అతని గుండెను ఆడేట్లు చేశారు. వారంరోజులు తను అతనికి విపరీతమైన సేవలు చేసి, అతనికి పూర్తి ఆరోగ్యం చేకూరేట్లు చేసింది. అప్పటినుంచి ఆ దంపతులకు తను ఇలవేలుపైంది.

ఇంతలో భోజనాలకు పిలుపొచ్చింది. లేచి మొహం కడుక్కొని డైనింగ్ టేబుల్ దగ్గరకు వచ్చింది. శేఖర్ కదిలాడు. "మీరు దుఃఖంతో సగం అయిపోయారు. కొత్త వాతావరణం మారితే ఆరోగ్యం కుదుటబడుతుంది కదా. వూటీకో, కొడైకెనాల్‌కో, సిమ్లాకో పోరాదూ?" కూరముక్కలు లాక్కొంటూ" పోవచ్చు. ఆ కొత్త ప్రదేశాలు, అపరిచిత భాషా సంస్కార పద్ధతులు. శాంతికంటె అశాంతిని ఎక్కువ కలుగచేస్తాయని నా భయం."

"అలా అయితే తిరుపతికి పోండి, అక్కడ మా కాటేజ్ కూడా వుంది.'

సందేహిస్తూ అన్నం కలుపుతున్న సుజాతను చూసి, "డాక్టర్, ఆ ఏడుకొండలవాని దయవల్ల తప్పక మీకు మనశ్శాంతి కలుగుతుంది. కాదనకండి."

అవును తను కాదనలేకపోయింది. గాలి మార్పు అవసరం కూడా.

స్టేషన్‌కు అందరూ వచ్చారు. తన మామగారు, అత్తగారు బయల్దేరారు. అందరూ సిద్ధమైన తర్వాత, 'మీరు నాకుసహోదరిలాంటి వారు సుజాత బొట్టుపెట్టి, చీరె ఇవ్వవలసిన మిమ్మల్ని ఉత్త చేతులతో శ్రీ వేంకటేశ్వరుని సన్నిధికి పంపిస్తున్నందుకు నేను ఎలా కుమిలి పోతున్నానో మీకు తెలియదు. నా తరఫున మీ చేతులతో ఆ వెంకటేశ్వరునికి ఈ వందరూపాయలు సమర్పించండి" దుఃఖంతో కుమిలిపోయాడు. శేఖర్. శైలూ కన్నీళ్లు తుడుచుకుంది, రైలు కెవ్వున కూసి దూసుకుని పోయింది. సుజాత హృదయం. అతని సోదరీ వాత్సల్యానికి ఎంతగానో సంతోషించింది. జి.టి.ఎక్స్‌ప్రెస్ వేగం హెచ్చించింది. సికిందరాబాద్‌లోని చివరి దీప స్తంభం కూడా కనుమరుగైంది. శూన్యంగా చీకట్లోకి చూస్తున్న సుజాతకు స్మృతి పథం గిరుక్కున తిరిగింది...అది ఆమె థర్డ్ ఇయర్ చదువుతున్న రోజులు, కాలేజి ప్రారంభోత్సవానికి వచ్చాడు. ప్రసాద్. సాంస్కృతిక కార్యదర్శి విజయ్, ప్రసాద్ చాలా దగ్గర స్నేహితులట. కవిగా, నటుడిగా, ఒక పోస్ట్‌గ్రాడ్యుయేట్‌గా తనకు పరిచయం చేయబడ్డాడు. "మిస్ సుజాత. ఈనాటి సంగీత రూపకం "దీపకన్య" గీతం రాసింది. బాణీలు కట్టింది ప్రసాద్. ఈమె లేడీస్ రెప్రజెంటేటివ్. నమస్కార ప్రతి నమస్కారాలైనా తర్వాత వారు విడిపోయారు. తెర విడిపోయే ముందు లైట్లన్ని ఆర్పేశారు. చీకట్లో ప్రసాద్ వచ్చి తన పక్కగానే కూర్చున్నాడు.



దీపకన్య
శిల్పి: శ్రీ కె. ఎల్. ధర్

తనను చూస్తునాడని గ్రహించింది సుజాత. సిగ్గు పడింది. ఆశగా చూస్తున్న అతని కళ్ళల్లోకి చూసింది. అదే ఆ చీకట్లో వెలుగు. కార్యక్రమం ముగిసింది. ప్రసాద్ అక్కడే మిగిలిపోయాడు. తనూ ఫ్రెండ్స్ బస్సు కోసరం అక్కడే వెయిట్ చేస్తున్నారు. వచ్చే, పోయే బస్సుల్లో విద్యార్థులు తోసుకుని ఎక్కుతునారు. పంజాబీ, సింధీ, గుజరాతీ, మహారాష్ట్రీల అమ్మాయిలందరూ మగవాళ్ళతో పోటీగా ఎక్కుతూనే వున్నారు.

కాస్త సేపటికి ఒక బస్సులో కాలు మోపే స్థలం దొరికింది తనకు. కదిలిన బస్సు తన చేయి మీద ఒక వత్తిని పడేసింది, పట్టుకొన్న ఆసరాను విడిచేసింది. జారి పడేదే...కాని, మరొక వ్యక్తి బస్సు కోసరం పరుగెత్తుకుని వస్తున్నాడు. పడిపోతున్న సుజాతను సురక్షితంగా ఎక్స్‌ప్రెస్‌లో చేర్చాడు. మైకం వదిలేప్పటికి ఆ వ్యక్తిని ప్రసాద్‌గా గుర్తించింది.

"థాంక్యూ" కృతజ్ఞత తెల్పి, లేచి వెళ్ళబోయింది. "వెళ్తారా? నో ప్లీజ్. మళ్ళా ఏ బస్సులో నుంచైనా జారి పడగలరు" అన్నాడు.

"మీరున్నారు పట్టుకోవడానికి." గబుక్కున అని కనుక్కున వేలు కరుచుకొంది. "అవుననుకోండి... కాని ఇక్కడ ఇంతసేపు విశ్రాంతి చేసినందుకైనా కాస్త బిల్ చెల్లించి వెళ్దాం." అన్నాడు చిరునవ్వు నవ్వుతూ. ఇక తనూ రొక్కింది.

"కాఫీ తీసుకొంటారా?"

"నా కలవాటులేదు."

"మొహమాట పడుతున్నట్టుంది... నా కోసమైనా... అదే... మర్యాద కోసమైనా"

"సరే."

బేరర్ తెచ్చిన కాఫీ చప్పరిస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

"మీ "దీపకన్య" చాలా బావుంది."

"నిజమే. ఇంతవరకు అలాంటి ఊహాసుందరలే నామనస్సును ఆక్రమించి నాకు పిచ్చెక్కించాడు." అన్నాడు. తనకర్థంకాలే.

"మరి మీ భావనలకు సరిపడేట్టు వేశారా మా కిరాకాల...?" అని అడగింది.

"ఎవరు చూశారు?"

"మీరు చూడలేదూ?" తెలిసివుండికూడా ఈ ప్రశ్న వేసింది.

"లేదు ఒక అందమైన అమ్మాయిని చూస్తూ కూర్చున్నా.' కాస్త ఉత్సాహంగా 'ఆమె చాలా చూపుల కోసం ఎదురు చూడటంతోనే సరిపోయింది" అన్నాడు. తలవాల్చేసింది. "ఎవరండి ఆ అదృష్టవంతురాలు; ఎక్కడ కూర్చున్నది." "ఎక్కడైతే ఏంలెండి." కాస్త బాధగా జవాబిచ్చాడు, కాఫీ కప్పు ఖాళీచేస్తూ "నా మనోసింహాసనాన్ని ఎప్పుడధిష్ఠించిందో నాకు తెలీదు... పోనీలెండి మీకు నచ్చిందా నా గీతం."

"చాలా బావుంది. ముఖ్యంగా చివరికి తను పూర్తిగా కాలిపోతూ వెలుగునిస్తున్నానే సంతోషంలో దుఃఖపూరితమైన ఆ గీతం నా మనస్సును కదిలేసింది. కంగ్రాచ్యులేషన్స్."

"అయితే నా "దీపకన్య" ఇన్నాళ్ళకి తరించింది." అన్నాడు. ఇద్దరూ లేచారు. అదే ప్రసాద్ — సుజాతల ప్రణయానికి నాంది.

చీకట్లోనుంచి వెలుగులోకి వచ్చారు, కాజీపేట జంక్షన్.

మామగారికి, అత్తగారికి పళ్లు, పాలు ఇచ్చి, తనూ కాసిన్ని పాలుతాగి మళ్లీ కిటికి దగ్గర కూర్చుంది. ఆ గోలనుంచి 15 నిమిషాల తర్వాత కదిలింది రైలుబండి.

......నెల రోజుల వరకు మళ్ళా ప్రసాద్ కనపడలా. సుజాతకు. హాస్పిటల్, చదువు వీటితోనే సరిపోయింది. ప్రసాద్ వచ్చాడు ఒకసారి ఉన్నట్టుండి, విచిత్రంగా కలిశారు తను బస్సెక్కబోతున్నది. తను దిగబోతున్నది, ఇద్దరు కలిసే దిగారు, "పదండి ఎండ ఎక్కువగా వున్నది. కాలేజీలోకి పోదాం. విజయ్‌ని కలవడానికి వచ్చారా?" "లేదు సుజాత, విజయ్‌ను ఇంటి దగ్గరైనా కలవచ్చు, నేను వచ్చింది మిమ్మల్ని కలవడానికే" అతని నిర్భయానికి, నిస్సంకోచానికి తను ఆశ్చర్యపోయింది. కాలేజీలో

పోకుండా. లిబర్టీ టాకీస్ వైపు పోయారు. దారిలో "హాల్‌మర్ ఐస్ క్రీం పార్లర్"లోకి వెళ్ళారు. అలసట తీర్చుకొని. బేరర్ తీసుకొచ్చిన ఐస్ క్రీం పూర్తి చేయడానికి ఉపక్రమించారు.

"ఈ మధ్య విపరీతంగా చదువుతున్నారేమిటీ కళ్ళు లోపలికి పోయినయి." తింటూన్న అయిస్ క్రీం ఆపుతూ. "మీరు కళ్ళనే ప్రత్యేకంగా చూస్తారేం. నా దేహంలో ఏ మార్పు మీకు కనపడ లేదా ఏం" అంది నవ్వుతూ.

అదికాదు డాక్టర్..." నా పేరు సుజాత... డాక్టర్ కాదు."

"మనం కలువ పూవునే చూస్తాం కాని. చుట్టూ వున్నది కదా అని బురదను కూడా స్తోత్రం చేయం కదా!" అన్నాడు ప్రసాద్ జవాబుగా,

"ఏమో బాబు మీరు కవులు. ఏమైనా చెప్ప గలరు...ఇంతకీ నాతో మీకు..."

"అంటే అతిగా మాట్లాడొద్దనేనా! "Good News" నాకు వుద్యోగం వచ్చింది, విశాఖపట్టణంలో. ఇంకా కొన్నాళ్ళల్లో వెళ్ళిపోవాలి."

"కంగాచ్యులేషన్స్. చూడండి ప్రసాద్. మీరు మరోలా అనుకోకండి. ఇప్పుడు నాకు క్లాస్ వుంది. సాయంత్రం మా ఇంటికి ఒకసారి..."

"తప్పక వస్తాను... అడ్రస్ ఇవ్వండి మరి." తను అడ్రస్ ఇచ్చింది. ప్రసాద్ అన్నంత పని చేస్తాడు. వస్తానన్నాడు వచ్చాడు.

ఇంట్లో అందరూ ఆ రోజున సినిమాకు శాటోలు వెళ్ళుతున్నారు. అందరికి ప్రసాద్‌ను పరిచయం చేసింది. డ్రాయింగ్ రూంలో కూర్చున్నారిద్దరూ.

"అన్నట్టు అడగటం మరిచా. మీ వాలు చూపుల సుందరి మీ హృదయాన్ని అధిష్టించిందా?" చిరునవ్వు నవ్వుతూ ప్రశ్నించింది.

"అదే తెలుసుకోవాలని ఎంతో ఉబలాటంగా వుంది నాకు" అన్నాడు సీరియస్‌గా.


"ఇద్దరూ నవ్వుకొన్నారు. తన వుద్యోగం గురించి. కాలేజీ విషయాలు గురించి మాట్లాడుకున్నారు. కొంతసేపయినాక ప్రసాద్.

"సుజాత. నాకెలా మొదలెట్టాలో తెలియడం లేదు."

"మీ కవులతో వచ్చిన చిక్కే. ఇది ఎలా మొదలుపెట్టాలో తెలీదు. ఎలా అంతం చేయాలో తెలీదు, మధ్య కథ బాగా రక్తిగా వుంటుంది." అంది అదోలా నవ్వుతూ.

"అలా నవ్వకు సుజాత, నాకెందుకో అదో మాదిరిగా వుంటుంది."

"అంటే."



మైసూరులోని సోమనాథపుర దేవాలయంలోని శివపార్వతుల శిల్పం

ఫొటో : కలి. డి. పుష్పలు.

"ఆ మల్లెలు విరగబోసినట్టు, సన్నజాజులు నవ్వినట్టు...వీళ్ళు నురుగులతో ఉరకలేస్తున్నట్టు..." భావనా ప్రపంచంలోకి పోతూన్న ప్రసాద్‌ని ఆపింది

"చాలు...చాలు... "సరే...నన్నేం చేయమంటారు?"

"మీరు ఈ పాటికి గ్రహించి వుండాలి." గ్రహించలేదని తెలుసుకొని. "అవునంటె మీకెలా అర్థం అవుతుంది - మీరు మనుష్యుల బాహ్యశరీరంతోనే కాని. అంతరాత్మ, మనస్సును కాదుగా చదివేది...దేహంలోని అల్పత్వం, లోపాలు తప్ప హృదయంలో రగిలే పరివర్తనల అంతిమ ఛాయాచిత్రం కాదుగా మీకు పనికొచ్చేది." చాలా సీరియస్‌గా చెప్పాడు.

"కవిగారికి ఆవేశం వస్తున్నట్టుంది. కూల్ డ్రింక్ తెమ్మంటారా?" కవ్వించింది. "సుజాతా, ఇంకా ఎన్నాళ్ళిలా పరీక్షిస్తావు. నా మనస్సర్థం చేసుకో. నన్ను నీవాడ్ని చేసుకో. నా హృదయ సింహాసనాన్ని అధిష్టించు. ముఖకవళికలు మారినాయి. "మీ అంత త్వరగా నిర్ణయాలకు రావడానికి నేను ఫ్రీని. నా హృదయం మీ కర్పితమైంది. అంతకంటె నేనేం...సంతోషంతో లేచాడు "అయితే వస్తా డాక్టర్...సుజాత, రేపు 6-30కు టాంక్‌బండ్ మీద కలుద్దాం." అంటూ వెళ్ళిపోయాడు. అలా చాలా సార్లు కలిసారిద్దరు. విశాఖలో వున్న మూడేళ్ళు ఎంతో హాయిగా వుండేవాడు, అతని ప్రేమలేఖలు ఒక్క ప్రేమమయమేకాదు. నీతికి, ధర్మానికి, కర్తవ్యాలకు బోధనా గ్రంథాలు. ప్రసాద్‌ద్వారా ఈ లోకాన్ని చాలా అర్థం చేసుకొంది. అంతేకాదు...తన తండ్రి జీతం! వారి కుటుంబావసరాలకు బొటా బొటీగా సరిపోయేది. అడిగినప్పుడల్లా ప్రసాద్

# డాక్టర్ సుజాత

ఒప్పించి. తన్ను డాక్టరుగా చేసుకొన్నాడు.

తను డాక్టర్ సుజాతగా రూపొందింది. ప్రసాద్ తను పనిచేస్తున్న కంపెనీలో మానేజరయ్యారు హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. కృతజ్ఞతా పూర్వకంగా ఆ వెలలేని కానుకను ప్రసాద్ దగ్గరకు పంపాడు. తనకు పెళ్లి చేసి... ప్రసాద్ సుజాతల వివాహం చాలా అందంగా, ఆనందంగా జరిగింది. తను గాంధీ హాస్పటల్‌లో చేరింది.

...వివాహం జ్ఞాపకం వచ్చేప్పటికి తనకు దుఃఖం ముంచుకొచ్చేసింది. పెళ్ళికివచ్చిన వాళ్ళ దీవెనలు ఈనాడు బూడిదలో పోసిన పన్నీరైనాయి. కూర్చోలేక బెర్త్‌మీద పడుకొని తనివితీరా ఏడ్చింది. రైలు దడ దడలో, తన దుఃఖం తనకే వినపడలేదు. అలాగే నిద్రపోయింది.

గూడూరులో ఉదయం 10.30 గంటలకు. అత్తగారు, మామగారు కాఫీ త్రాగొచ్చిన తర్వాత తను బయల్దేరింది. బయట ఏవో ఏడ్పులు వినిపిస్తున్నాయి హడావిడిగా పరుగెత్తుతున్న వ్యక్తిని ఆ విశేషం ఏమిటని అడిగింది "ఎవరో వ్యక్తి రైలుక్రింద పడ్డాడు." అక్కడకు గబగబ నడిచింది.

అతి భయంకరమైన దృశ్యం. దెబ్బ తగలని ప్రదేశం లేదు ఆ వ్యక్తికి. అతని భార్య శాపోలు గుండెలు బాదుకొంటూ ఏడుస్తున్నది. ఇంతలో "మెడికల్ ఆఫీసర్ వూళ్లో లేడని వార్త ఎవరో మోసుకొచ్చారు. తన మెడికల్ చెస్ట్ కోసం మనిషిని పంపి, అంబులెన్స్ సహాయంతో. వ్యక్తిని బల్లమీద పరుండబెట్టారు, గాయాలు డ్రెస్ చేసి, అతనికి ఇంజెక్షన్ ఇచ్చింది. అరగంటయిన తర్వాత మనిషి కదిలి, మంచినీళ్ల కోసం అడిగాడు. అతనికి పాలిప్పించి. కాస్సేపైన తర్వాత జనరల్ హాస్పిటల్‌కు తీసికెళ్ళమంది. తను మళ్ళా వెయిటింగ్ రూము వైపు కదిలింది.

చావునుంచి బ్రతికిన వ్యక్తి భార్య ఆమె కాళ్ళు పట్టుకొంది. "మీకు నూరేళ్ళాయుష్షమ్మా. నా పెనిమిటిని బ్రతికించారమ్మా. మీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేనమ్మా. దేముడు మిమ్మల్ని ఎప్పుడూ సుమంగళిగా వుండాలమ్మా." ఆమెను లేవనెత్తి "అందరూ నీ అంత అదృష్టవంతులు కారమ్మా" అంటూ అక్కడినుండి బాధగా కదిలింది.

బస్సెక్కారు తిరుపతికి. "పాపం. ఆ వ్యక్తి మరణిస్తే, ఆమెకూడా తనలాగే జీవితాంతం దుఃఖించేది. కృంగి కృశించేది పాపం." అలాగే ఆలోచిస్తూ వుండిపోయింది రెండున్నరగంటల ప్రయాణం తర్వాత తిరుపతి చేరుకున్నారు ముగ్గురూ.

కాఫీ, ఫలహారాలు ముగించికొని వచ్చి కూర్చున్నారు. అలా ప్రకృతిని చూస్తూ కాస్సేపు పిచ్చాపాటి మాట్లాడుకొని నిద్రపోయారు.

తెల్లవారుఝామున పుష్కరిణిలో స్నానాలు ముగించుకుని దైవ దర్శనానికి వెళ్ళారు. సుప్రభాత స్తోత్రం వీనుల విందుగా వుంది. అది వింటూ భక్తి పారవశ్యంలో మునిగి తేలింది. ప్రభాతసేవ ముగించి కాటేజీకి తిరిగి వచ్చారు. భోజనంచేసి ధర్మ దర్శనం కోసం లైనులో నుంచున్న రెండు గంటలకు ఆ శ్రీనివాసుని దర్శనం కలిగింది. ఆ మంగళమూర్తి ఎత్తైన విగ్రహంలో జీవకళ వుట్టిపడుతున్నది. ఆ కరుణామూర్తి అభయహస్తం తనకు కొత్తమార్గం చూపుతున్నట్టుంది. భగవంతుని అపాంచలదృష్టి తన్ను పులకరింప జేసింది. తనలో నూతనజ్యోతి వెలిగింప జేసింది. చిరునవ్వు చిందిస్తున్న ఆ తేజోమూర్తిని కన్నులారా చూస్తూ అలా మూడు నిమిషాలపాటు నిలిచి వుండిపోయింది.

సాయంకాలం అలా చంద్రగిరివైపుకు వెళ్ళింది. ప్రశాంతంగావున్న ఆ ప్రదేశంలోని



మండపంలో కూర్చుంది. ఎత్తయిన ఈ కొండల మీద భగవంతుడు ఎందుకు ఇలా వెలిశాడు. అర్థం కాకుండా వుంది. నిజం...భగవంతుడైన వాళ్ళందరూ. అందకుండా, ఎంతో పైన వుంటారు. నిట్టూర్చింది బాధతో.

ఒంటరిగా కూర్చున్న సుజాతకు ప్రసాద్ జ్ఞాపకం వచ్చాడు. కళ్ళముందు అతని రూపం కదిలింది. పెళ్ళయిన మూడు నెలలకు, శృంగార యాత్ర (హనీమూన్)కు బయల్దేరారు మైసూర్. అక్కడి ఆ వాతావరణం ఎంత అందమైనదో చూస్తేతప్ప తెలియదు. ఇంద్రభవన్‌లో దిగి, వూరుచూడడానికి బయల్దేరారు. తీర్చిదిద్దిన ఆ పురవీధులను ఎంతగా పొగిడిందో తను. మర్నాడు టాక్సీలోఎక్కి ప్రసాద్, తను మొట్టమొదట చాముండేశ్వరీ దేవాలయానికి వెళ్ళారు జగన్మాత దర్శనం చేసుకొని. అందంగా చెక్కబడ్డ ఆలయ కుడ్యాలను చూచి వీరిద్దరూ బయటకు నడిచారు. దారిలో మహిషాసురుని ఎత్తయిన విగ్రహం ముందు తన్ను నిలబెట్టి ఫొటో తీశారు, ఫొటోలు కడిగిన తర్వాత ఆ బొమ్మ చూసి ఎంతగా నవ్వారో.

వేగంగా టాక్సీ "నంది కొండల మీదికి దారి తీసింది. మిన్నంటుతున్న మహానంది విగ్రహాన్ని చూచి వివశయింది సుజాత. నిచ్చెనలమీద ఎక్కి పూమాలలతో అలంకరిస్తున్న భక్తులను చూచి వారి శ్రద్ధా భక్తులకు సంతోషించింది. అక్కడినుండి వారు దారిలో ఆ కొండలమీద ఆగారు. దూరాన "లలితమహల్" 'మహారాజా పాలెస్' చూశారు. అక్కడి ప్రకృతి శోభను తిలకిస్తూ అలాగే వుండిపోయారు.

"సుజాతా... అదృష్టమంటే నాది...నీ లాంటి అందమైన భార్య దొరకటమే నాకు కేవలం పూర్వజన్మ ఫలితం."

"వుహూఁ. నిండుమనస్సుతో ప్రేమించే భర్త ఎంతమంది స్త్రీలకు దొరుకుతారు. ఎన్నినోముల పంటో మీరు నాకు భర్తగా దొరికినారు."

"నిజమే నేమో... సుజాత. స్త్రీ - పురుషుల కలయికకు ప్రకృతి అని పేరు పెడతారు. కృత్రిమంగా ఈ ప్రకృతిని మనం చేరదీశామేమోనని అనిపిస్తుంది నాకు." అన్నాడు ప్రసాద్

"పెద్దలు మనల్ని ఆశీర్వదించారు... కాని మనది ప్రేమ వివాహం అని తెలిసేసరికి ఎందుకో వింతగా చూచారు. ప్రకృతిలో వింత ఏమిటీ అని కదూ మీరనేది?"

"చాలా వింతగా వుంది. ఇటు చూడు సుజాత ఈ ప్రకృతి...నోటమాట లేని ఈ కొండలన్నీ భూమిని కరచుకుని వుంటాయి. అదిగో అక్కడ చూడు. అది ఒక పిచ్చి చెట్టు. కాని ఆ తెల్లని పూవు చెట్టు. అందున్న గుబాళింపు జేస్తున్నది. ఇంకా చూడు... దూరంగా కనపడే ఆ కావేరి నది పోయి సముద్ర గర్భంలో కలుస్తున్నది... ఈ ప్రక్కనే చూడు... ఆ పువ్వులోని మధువుని ఎలా ఆస్వాదిస్తున్నదో ఆ తెనెటీగ... ఇదంతా ప్రకృతి... ఇవి ఎవరితోటి సంబంధించిన విషయాలుకావు......మానవుడు — స్త్రీ కలవాలి... అదే ప్రకృతికాదు సృష్టికి నాంది. ఎవరైనా కలపని మనస్సులు కలవందే వారిద్దరూ శోభయమానంగా నిలవదు సంసారం. ఇలా అడవిపాలైన వైద్య మూలికలుగా పడి వుంటాయి."

"ఎంత బాగా చెప్పారండి... ఇన్నాళ్ళు ప్రేమలో అర్థం నిజంగా నాకు తెలియదండి." అంటూ అతని మీద వాలింది.

"సుజాత ప్రేమించమని, చెప్పించి చేయించే ప్రేమ బాహ్యంగా వెల్లడి చేసి ప్రేమించే ప్రేమ కాదు — అది ఒక నటన ప్రేమ అనేది హృదయంలో నుంచి ఉప్పొంగి రావాలి... ప్రేయసి ప్రియుడు, ప్రియుణ్ని ప్రేయసి, ఆత్మ పూర్తిగా ఆరాధించటం నేర్చుకోవాలి. కలకాలం నిలవగలగాలి...అదీ ప్రేమంటే..."ఇలా నా వడిలోకి వాలిన నిన్ను..." తను సిగ్గుతో దూరంగా వెళ్ళింది. "అదే...అలా సిగ్గుతో తల దూర్చిన నిన్ను, తెల్ల చీరెలో మిసమిసలాడే ఆ నిండు యవ్వనం, తొణికిసలాడే ఆ చిరునవ్వు పైకెక్కి కంపెక్కిన గులాబి చెక్కిళ్ళు ఎంతటి అదృష్టం

వుండాలి పొందడానికి..." అలా సాగేది వారిద్దరి ప్రణయం. బృందావనంలో ప్రసాద్‌తో స్వర్గమే చవి చూసింది. అక్కడి నుండి బెంగళూర్. పది రోజులు వారక్కడ అనుభవించిన ఆనందం జీవితంలో మరుపురానిది. శృంగార యాత్ర ముగిసింది. ఎవరి పనిలో వారు నిమగ్నులైపోయారు. పది మందిలో పుట్టి పెరిగిన ప్రసాద్‌కు. ఎవరూ దగ్గరలేరని బాధగా వుండేది ఒక్కొక్కప్పుడు. తను అంతే...కాని వారిద్దరి అన్యోన్యతా జ్యోతి ముందు. దాన్ని మరువగల్గారు వారు.

ఒకరోజు రాత్రి. భోజనంచేసి పడుకొన్నారు. కింద కాలింగ్ బెల్ మ్రోగింది అప్పటికే అర్థరాత్రి దాటింది. తను క్రిందకు వెళ్లొచ్చి మళ్ళా పడుకుంది.

ఎవరు సుజాత ?" ఎవరు లేరులెండి రామారావుగారి భార్య నెప్పులు పడుతున్నదట. అని తను సర్దుకుని పడుకుంది. "మరి వచ్చి ఇలా పడుకొన్నావేమిటి ?" ప్రసాద్ తొందర చేయసాగాడు.

"ఆఁ పోనిద్దురూ ... "ఎప్పుడు వుండేదే ఈ గోల. మీకు మాత్రం రెస్ట్ అక్కరేదా ?"

చాలా తప్పు సుజాత ... నీవు డాక్టరవన్న సంగతి మరిచిపోకు. సేవ చేయటమే నీ ధర్మం. నీ సుఖాల్ని త్యాగంచేసి అయినాసరే... ఎంత అతృతగా లేకపోతే పాపం అతనలా పరుగెత్తుకొస్తాడు ... నీ వల్ల అనవసరంగా రెండు ప్రాణాలు దెబ్బతింటాయి. లే...లే...పని కట్టుకొని ప్రసాద్ తన్ను రామారావింట్లో దింపి వచ్చాడు.

...ఎంత సహనశీలుడు...ఎంత ఉదారబుద్ధి కలవాడు తన సుఖాల్ని త్యాగంచేసి అయినా. ఇంకొకళ్ళకు సహాయం చేస్తాడు. "కాటేజీ"కి తిరిగొచ్చి భోజనం చేసి పడుకొంది.

వాళ్ళొచ్చి నాలుగయిదు రోజులు మామూలుగా జరిగిపోయినయి. ఒకరోజు తిరుపతిలో ఆ వెంకటేశ్వరుని ఉత్సవం చాలా బాగా చేశారు. ఆ రోజు పౌర్ణమి వెన్నెల మీదపడుతున్నది... ప్రసాద్‌కు అలా వెన్నెల మీద పడితే ఎంత ఆనందిస్తాడో.

...సరిగా ఆరు నెలల్కితం. ప్రసాద్ ఆఫీస్‌కుపోతూ. "సుజాతా సాయంత్రం హాస్పిటల్ నుంచి త్వరగా రా ... రవీంద్ర భారతిలో. కుమారి యామినీ డాన్స్ ప్రోగ్రాంకు వెళ్దాం". అని చెప్పివెళ్ళాడు.

మామూలుగా, హాస్పిటల్ పనిచేస్తున్నంతసేపు ఈ లోకాన్నే మరిచిపోతుంది తను. ఎప్పుడో మూడు గంటలకు టెలిఫోన్ కాల్ వచ్చింది. కుర్చీలో కూర్చునట్టే ప్రసాద్ మూర్ఛబడ్డాడు. నోట మాటలేదు. కళ్ళు తెరిచాడు." ఫోన్‌లో గొంతు రిసీవ్ చేస్తున్నాడు. సుజాత పరిస్థితి దాదాపు అంతే అయింది.

హాస్పిటల్లోకి తీసుకొచ్చిన ప్రసాద్‌ని చూసేప్పటికి తన చేతులు వణికినాయి. తను వైద్య శాస్త్రం అంతా మరిచిపోయినట్టయింది. కాలు చేయి మెదలు అన్నీ ఆగిపోయినయి. డాక్టరు రామయ్య. ఛీఫ్ సర్జన్‌ని పిలిపించారు. అతన్ని 6 గంటలు శ్రమించి ఆరే జ్యోతిలో కొద్దిగా నూనెపోశాడు. వత్తిని కాస్తతోయగల్గాడు పైకి.

డాక్టరు సుజాత. ప్రసాద్ గారు. ఆఫీస్ రూంలో వున్న ఎయిర్ కూలర్ నుండి వెలువడిన విషవాయువులవల్ల ఫెయింట్ అయినారు. గుండె చాలా బలహీనంగా వుంది. మిగతా నే చెప్పలేను. గాడ్ బ్లెస్ యు.

తను రెండురోజులు చేసిన సేవకు. ఇచ్చిన మందుల ఫలితంగా ప్రసాద్ లేచాడు. తన్ను హృదయానికి అదిమి పట్టుకొని గట్టిగా ముద్దుపెట్టుకున్నాడు. ఆమె ని స్త్రీమూర్తి కుమిలి కుమిలి ఏడ్చింది. ప్రసాద్ మొదలెట్టాడు. "సుజాతా, నువ్వు డాక్టరివి. మనుష్యులు పుట్టటం చావటం నీంకే కొత్త కాదు.

అయినా, నా చావు నాకు చాలావిషాదకరంగా వుంటుంది. ఆమె స్త్రీ గట్టిలు తెంచుకుంది. "మీకు విశ్రాంతికావాలి, కాస్సేపు పడుకొండి... ప్లీజ్"

"నీకు మాత్రం తెలియదా సుజాతా? ఈ దీపం కొండెక్కబోతున్నది...నీ చేతిలో ఇక లేదు సుజాత...నీకు ఎటువంటి సుఖాలీ మిగల్చలేకపోయా...ఆఖరుకు సంతానాన్ని కూడా..."

"మీకు దణ్ణం పెడతా...పడుకొండి...అలా మాట్లాడకండి."

"సహా అయితే అర గంట బతుకుతానేమో. విషవాయువుల పూర్తిగా నన్ను తినేసినట్లు నేను కోరేది ఒక్కటే...నా కోర్కె నెరవేరుస్తావని నాకు నమ్మకంవున్నది. పగలైనా రాత్రియినా నీవు ప్రజాసేవ కొరకు పుట్టావన్న సంగతి మరచిపోకు...నిన్ను మళ్ళా వివాహం చేసుకోమని కాని...వద్దని కాని నేను చెప్పను — అది నీ ఇష్టం...నీ జీవితాంతం వరకు ప్రజాసేవ చేస్తూ శోభిస్తున్న నా ఆత్మను. సంతోష పెట్టాలని అశిస్తున్నా" అంటూ తన కళ్ళల్లోకి చూచాడు చేయి చాపుతూ.

చేయి కలిపిన తన్ను తన వక్షంమీదికి ఒక్కసారి లాక్కున్నాడు. అదే అతని గుండెలో తను ఆఖరిసారి దాగింది. ఆగిపోతున్న అతని గుండె తనకు బాగా వినవచ్చింది. కళ్ళు మూశాడు ప్రసాద్. వల్లబడుతున్న శరీరం...షాక్ తిన్నట్టు లేచింది...

అతన్ని తలంచుకొంటూ. అతని గురించి దుఃఖించి దుఃఖించి ఎప్పుడు నిద్రపోయిందో తనకే తెలియదు.

తెల్లవారుఝామున లేచేప్పటికి ఎవరో చెప్పుతున్నారు తన మామగారికి. "నిన్న రాత్రి రెండు బస్సులు ఢీ కొట్టుకుని 80 మందికి పైగా బలమైన గాయాలు తగిలాయట. ఒక కారు మొత్తం ఆ ప్రమాదంలో చిక్కుకొన్నదట. డాక్టర్ల కోసం క్రిందికెళ్ళారు మనుష్యులు. గబగబ బట్టలు మార్చుకొని "ఇన్‌ఫర్‌మేషన్" సెంటర్‌లో తను డాక్టర్‌గా ఎరుకపరిచి ప్రజాసేవలో దిగింది.

మూడు రోజుల నిరంతరకృషి. తనతో సహకరించిన అనేక డాక్టర్ల కృషివల్ల. చాలా మంది బ్రతికారు, సుజాతకు విపరీతమైన హాయి కల్గింది. ఇంతటి హాయిని కల్గిస్తుంది కాబట్టే ప్రసాద్ తనను అల్లాంటి కోరిక కోరాడు. అవును...... ప్రజాసేవ వల్లే. సుజాత మనస్సుకు శాంతికల్గింది. ఇక తన జీవితం దానికే అంకితం. ప్రసాద్ ఆత్మశాంతి కంటె తనకు కావలసింది మాత్రం ఏమిటి... "ప్రజాసేవ తన విద్యుక్త ధర్మం.

దృఢ విశ్వాసంతో తిరుగు ప్రయాణం అయింది డాక్టర్ సుజాత.........


## ఆయుర్వేద ఇంజక్షన్లు

లహసాన్ : వెల్లుల్లినుండి తయారింపబడినవి. పక్షవాతము. సర్వాంగవాతము. రక్తపుపోటు. పార్శ్వపునొప్పి. కంటిబిడ్డ గుణములు, సూతికా వ్యాధులు మొదలగువాటికి

మల్టికాంప్లెక్సు : అశ్వగంధ, అమృత మూలికలనుండి తయారు. "బి" విటమిను లోపము కలవారికి అమృతము. నరముల బలహీనత. చురుకులు, పోట్లు. దడ. నిద్రలేమి మొదలగు వానికి.

స్పెషలనాయి : వేప, నేలవేముల నుండి తయారు. వరుస జ్వరములు. శీత జ్వరములు, జ్వరబిళ్లలు, పురాణజ్వరములు మొదలగు వాటికి.

మిగిలిన వివరములకు :

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ - 2